ఇంజినీరింగ్

ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థుల నుంచి నాలుగో ఏడాది అభ్యర్థుల వరకూ అందరికీ రెండో సెమిస్టర్ పరీక్షలు త్వరలో జరగబోతున్నాయి. ఏం చదవాలి, ఎలా చదవాలి, ప్రిపరేషన్‌లో ఏ జాగ్రత్తలు తీసుకోవాలి, పరీక్షల్లో ఎంత రాయాలి.. తదితర విషయాలపై సరైన అవగాహన ఉంటే కష్టానికి తగిన ఫలితంగా మంచి మార్కులు పొందే వీలుంటుంది. ఇందుకోసం అర్థవంతంగా చదవడానికి, ఆశించిన మార్కులు సాధించడానికి ఉపయోగపడే సూచనలను నిపుణులు అందిస్తున్నారు.



# సెమిస్టర్ పరీక్షల్లో సక్సెస్ సూత్రం!

ఇంజినీరింగ్ విద్యార్థులు ఏడాదంతా పరీక్షలు రాస్తున్నట్లే కనిపిస్తుంది. ఒక సెమిస్టర్ కాగానే రెండో సెమిస్టర్ సిద్ధమైపోతుంది. నాలుగేళ్లు ఇలా గడిచిపోతాయి. థియరీ సబ్జెక్టులకు గరిష్ఠంగా 100 మార్కులు. అందులో 25 మార్కులకు అంతర్గత పరీక్షలను కాలేజీలు, మిగిలిన 75 మార్కులకు సెమిస్టర్ పరీక్షలను విశ్వవిద్యాలయాలు నిర్వహిస్తాయి. పరీక్షలకు తయారవడం ఎప్పుడూ ఒత్తిడితో కూడుకున్నదే. అయినా చిత్తశుద్ధితో కొన్ని మెలకువలను పాటిస్తే పరీక్షలను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవచ్చు.



నీలమేఘశ్యామ్ దేశాయ్
Career Dev.Cell
ACE ఇంజినీరింగ్ కళాశాల

## నాణ్యమైన నోట్స్ తొలిమెట్టు

సిలబస్ ఇంకా పూర్తికాలేదని నోట్స్ తయారీని నిర్లక్ష్యం చేస్తే బ్యాక్‌లాగ్స్ బారిన పడతారు. అధ్యాపకులు చెప్పిన పాఠాలకు జతగా అవసరమైన విషయసేకరణ చేసి నోట్స్ సమగ్రంగా సిద్ధం చేసుకోవాలి. సమయం తక్కువగా ఉన్నప్పుడు తరగతిలోని పాఠాల వేగాన్ని అందుకోవాలంటే ఇంటి దగ్గర రోజువారీ పద్ధతిలో చదవాలి. దాని వల్ల వెంట వెంటనే వచ్చే ఇంటర్నల్, ప్రాక్టికల్, సెమిస్టర్ పరీక్షలకు సిద్ధంగా ఉండవచ్చు. క్లాస్ నోట్స్ కఠినంగా అనిపిస్తే అర్థమయ్యే సులువైన పదాలతో తిరగరాసుకోవాలి. కష్టమైన, అర్థంకాని పదాలతో ఉన్న నోట్స్‌ను బట్టీ పట్టడం మంచిది కాదు. కాలేజీకి వెళ్లని రోజుల్లో జరిగిన పాఠాలకు నోట్స్‌ను ప్రత్యేక శ్రద్ధతో రాసుకోవాలి.

ప్రతి సబ్జెక్టుకీ కొన్ని ప్రత్యేక పదాలు ఉంటాయి. సమాధానాల్లో వాటిని తప్పకుండా వినియోగించాలి. అందరూ తప్పనిసరిగా చదివే ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, హ్యూమన్ వాల్యూస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ వంటి సబ్జెక్టుల్లో ఎక్కువ మార్కులు సంపాదించాలంటే సరైన పదాల వాడుక అవసరం.

విద్యార్థులు తమ నోట్స్‌లను అధ్యాపకులకు ఇచ్చి పరిశీలించమని కోరాలి. అనుభవజ్ఞులైన లెక్చరర్ల దృష్టి నోట్స్ మీద పడితే దాని నాణ్యత పెరుగుతుంది. లోపాల సవరణ జరుగుతుంది.

### సమయం సద్వినియోగం

ప్రతి వ్యాసరూప ప్రశ్నకు గరిష్ఠంగా 25 నుంచి 30 నిమిషాల సమయం ఉంటుంది. కానీ అంతకంటే తక్కువ సమయంలోనే జవాబు రాయడం ప్రాక్టీస్ చేయాలి. చివరి నిమిషం వరకూ రాయకూడదు. కొంత సమయాన్ని మిగుల్చుకొని అన్నీ చెక్ చేసుకోవాలి.

పరీక్షల్లో విజయం కోసం సమయానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి. ఆచరణయోగ్యమైన టైంటేబుల్ తయారు చేసుకోవాలి. రోజూ కనీసం రెండు సబ్జెక్టులు చదవడానికి ప్రణాళిక వేసుకోవాలి. దీని వల్ల ప్రతి సబ్జెక్టునీ వారంలో రెండుసార్లు చదవచ్చు. పునశ్చరణా జరుగుతుంది. ఇదే సమయంలో అసైన్‌మెంట్లు, రికార్డులు రాసే పని కూడా ఉంటుంది. వీటికి సమయాన్ని అదనంగా కేటాయించాలి. కాలేజీలో విరామ సమయాల్లో పూర్తి చేయడానికి ప్రయత్నించాలి.

ఇంజినీరింగ్‌లోని అనువర్తన అంశాలకు ఇది తగిన విధానం.

సబ్జెక్టు బాగా అర్థం కావాలంటే రెండు లేదా అంతకంటే ఎక్కువసార్లు చదవాలి. నోట్స్ చదివేటప్పుడు పాఠ్యపుస్తకం దగ్గరే ఉండాలి. పాఠ్యపుస్తకాన్ని పరిశీలించాలి. అవసరమైన పాయింట్లు రాసుకోవాలి. సిలబస్ ప్రకారం నోట్స్‌ను సమీక్ష చేయాలి. ఇంజినీరింగ్‌లో ఇది చాలా ప్రధానం.

## గత ప్రశ్నపత్రాల విశ్లేషణ

పరీక్షలకు కేవలం పాఠాలు చదివితే సరిపోదు. గతంలో జరిగిన మూడు లేదా అయిదు సంవత్సరాల పరీక్షల ప్రశ్నపత్రాలను విశ్లేషించాలి. అధ్యాయాలవారీగా ప్రశ్నల సరళిని పరిశీలించాలి. దీని వల్ల ఏయే అధ్యాయాలపై దృష్టి పెట్టాలో తెలుస్తుంది. ఆ ప్రశ్నలకు జవాబులు సిద్ధం చేసుకొని అధ్యాపకుల అభిప్రాయాన్ని తీసుకోవాలి. పరీక్షల నాటికి మొత్తం సిలబస్‌పై సంతృప్తికర స్థాయిలో తయారవ్వాలి. రోజువారీ రివిజన్ చేయాలి.

## ఏ ప్రశ్నకు ఎంత సమాధానం?

సాధారణంగా కొన్ని ప్రశ్నలను రెండు లేదా మూడు మార్కులకు, మరికొన్నింటిని అయిదు లేదా పది మార్కులకు ఇస్తారు. వీటి జవాబుల పరిధి పట్ల స్పష్టత ఉండాలి. నిర్వచనాలు, మౌలిక సూత్రాల వంటివి రెండు లేదా మూడు మార్కులకు ఇస్తారు. మౌలికాంశాలపై వచ్చే ఈ ప్రశ్నలకు అయిదు లేదా ఆరు వాక్యాల్లో సమాధానాలు రాయాలి. అవీ స్థూలంగా, స్పష్టంగా ఉండాలి. సమయం వృథా చేయకూడదు. వ్యాసరూప ప్రశ్నలకు సమగ్రమైన జవాబులు తయారు చేసుకోవాలి. ఇవి సాధారణంగా నిర్వచనాలు, సిద్ధాంత నిరూపణలు, అనువర్తనాలపై ఆధారపడిన లెక్కల (న్యూమరికల్ ప్రాబ్లమ్స్)పై ఉంటాయి. వీటికీ సూటిగా చిన్న వాక్యాల్లో సమాధానాలు తయారు చేసుకోవాలి.

## ఇంజినీరింగ్‌లో ఎందుకు ఎక్కువ ఫెయిల్?

ఇంటర్మీడియట్‌లో పాయింట్ల వారీగా జవాబులు రాయడానికి అలవాటు పడిన అభ్యర్థులు సెమిస్టర్ పద్ధతికి వెంటనే అలవాటు పడలేరు. పరీక్షలు వెంటనే వచ్చేసినట్లు ఉంటాయి. ప్రిపరేషన్‌కు సరిగా ప్లాన్ చేయరు. అనువర్తన కోణంలో వచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయడంలో తడబడతారు. కొందరు పర్సంటేజీ పెంచుకుందాం అంటూ పరీక్షలను వాయిదా వేస్తారు. ఇంకొందరు ఇంజినీరింగ్ పరీక్ష విధానం పట్ల తగిన అవగాహన ఏర్పరచుకోరు. ఈ విధమైన లోపాల వల్ల సంప్రదాయం కోర్సులతో పోల్చినప్పుడు ఇంజినీరింగ్‌లో ఉత్తీర్ణత శాతం చాలా తక్కువగా ఉంటోంది. వీటి పట్ల మొదటి నుంచి అప్రమత్తంగా ఉంటే బ్యాక్‌లాగ్‌లు లేకుండా మంచి మార్కులు సాధించుకోవచ్చు. సెమిస్టర్ గరిష్ఠంగా 750 మార్కులకు ఉంటే, అందులో ప్రాక్టికల్స్‌కి 150 లేదా 225 మార్కులు ఉంటాయి. సరిగా సిద్ధమైతే 20 నుంచి 30 శాతం మార్కులు వీటి నుంచే పొందవచ్చు.

### పరీక్ష కేంద్రంలో...

- ❒ చివరి నిమిషం వరకు చదవద్దు. పరీక్ష రాసేటప్పుడు గుర్తు రాదేమోననే అనవసర భయాలు వదిలేయాలి.
- ❒ పరీక్షా కేంద్రానికి పావుగంట ముందే చేరుకోవాలి. కాసేపైనా మౌనంగా ఉండటం మంచిది.
- ❒ పరీక్షకు చదువుతున్న స్నేహితులకు అంతరాయం కలిగించవద్దు. వాళ్లు సందేహాలు తీర్చమని కోరితే క్లుప్తంగా ముగించాలి.
- ❒ కేటాయించిన సీటుకు పది నిమిషాల ముందే చేరాలి. ప్రశాంతంగా ఉండాలి.
- ❒ పెన్ను, పెన్సిల్, క్యాలిక్యులేటర్ వంటి వాటిని ముందే సిద్ధం చేసుకోవాలి. ఇతరులను అడగడం, వారికి ఇవ్వడం సరైనది కాదు.
- ❒ ప్రశ్నపత్రాన్ని పూర్తిగా చదవాలి. సమాధానాలు తెలిసిన ప్రశ్నలను గుర్తించాలి. బాగా వచ్చిన ప్రశ్నలకు ముందు జవాబులు రాయాలి. తర్వాత మిగిలిన వాటని రాయాలి.
- ❒ వీలైనంత వరకు ఒక విభాగంలోని ప్రశ్నలకు ఒకే క్రమంలో జవాబులు రాయాలి.
- ❒ అవసరమైన చోట స్పష్టత కోసం బొమ్మలు వేయాలి.
- ❒ సమయం మిగుల్చుకొని అదనపు ప్రశ్నలకు సమాధానాలు రాయడానికి ప్రయత్నించాలి.



- ❒ చివరి పావుగంటలో అన్ని జవాబులు సరిగా ఉన్నాయో లేదో చూసుకోవాలి.
- ❒ పరీక్ష ముగిసిన తర్వాత అనవసర చర్చలు చేయవద్దు. ఒకవేళ తప్పులు దొర్లినట్లనిపించినా ఆందోళన పడాల్సిన పని లేదు.

### ఇవీ జాగ్రత్తలు!

- ▮ పరీక్షల సమయంలో నిద్ర, తిండి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. శరీరానికి తగిన విశ్రాంతి ఇవ్వాలి.
- ▮ సాత్వికమైన, పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలి.
- ▮ సినిమాలు, షికార్లు, మొబైల్ ఫోన్లు, అనవసర ముచ్చట్లు, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలి.
- ▮ పరీక్ష కేంద్రాలకు మొబైల్ తీసుకెళ్లకపోవడం మంచిది.

---

ప్రభుత్వ ఉద్యోగాలు

# నోటీస్ బోర్డు

### యూపీఎస్‌సీ

1) కంబైన్డ్ జియో సైంటిస్ట్, జియాలజిస్ట్ ఎగ్జామ్-2018

**పోస్టులు:** జియాలజిస్ట్, కెమిస్ట్, హైడ్రోజియాలజిస్ట్ తదితరాలు.
**ఖాళీలు:** 70 **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో పీజీ ఉత్తీర్ణత. **వయసు:** 35 ఏళ్లకు మించకూడదు.

2) ఐఈఎస్/ఐఎస్ఎస్ ఎగ్జామ్-2018



**ఖాళీలు:** ఇండియన్ ఎకనామిక్ సర్వీస్-14, ఇండియన్ స్టాటిస్టికల్ సర్వీస్-32
**అర్హత:** ఎకనామిక్స్, మ్యాథమేటిక్స్ సంబంధిత సబ్జెక్టుల్లో డిగ్రీ, పీజీ ఉత్తీర్ణత.
**వయసు:** 21-30 ఏళ్ల మధ్య ఉండాలి.
**ఎంపిక:** రాతపరీక్ష/ వైవా/ ఇంటర్వ్యూ ఆధారంగా. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్.
**దరఖాస్తు ఫీజు:** రూ.200
**చివరితేది:** 16.04.2018
**వెబ్‌సైట్:** http://www.upsc.gov.in/

### ఓఎన్‌జీసీ

**సంస్థ:** ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్‌జీసీ) లిమిటెడ్, డెహ్రాడూన్.
**పోస్టులు:** ఎగ్జిక్యూటివ్ (హెచ్ఆర్/ ఫైనాన్స్/ అఫిషియల్ లాంగ్వేజ్), అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్.
**ఖాళీలు:** లీగల్ అడ్వైజర్-15, ఎగ్జిక్యూటివ్ ఖాళీలను తర్వాత వెల్లడిస్తారు.
**అర్హత:** 60శాతం మార్కులతో సంబంధిత స్పెషలైజేషన్లలో ఎంబీఏ/ పీజీ/ రెండేళ్ల పీజీ డిప్లొమా.
**వయసు:** 30 ఏళ్లకు మించకూడదు.
**ఎంపిక:** విద్యార్హతలు, యూజీసీ నెట్-2018 స్కోరు, క్లాట్-2018 స్కోరు, ఇంటర్వ్యూ ద్వారా.
**ఎగ్జిక్యూటివ్ పోస్టుల ఆన్‌లైన్ దరఖాస్తు:** 06.04.2018 నుంచి 27.04.2018 వరకు.
**లీగల్ అడ్వైజర్ ఆన్‌లైన్ దరఖాస్తు:** 23.05.2018 నుంచి 21.06.2018 వరకు
**వెబ్‌సైట్:** http://ongcindia.com/

### సుప్రీంకోర్టులో 78 పోస్టులు

**పోస్టులు-ఖాళీలు:** జూనియర్ కోర్ట్ అటెండెంట్-65, చాంబర్ అటెండెంట్-13
**అర్హత:** పదోతరగతి ఉత్తీర్ణత.
**వయసు:** 18-27 ఏళ్ల మధ్య ఉండాలి.
**ఎంపిక:** రాతపరీక్ష ఆధారంగా.
**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది:** 15.04.2018
http://supremecourtofindia.nic.in/

### ఎన్ఎండీసీ, హైదరాబాద్

**సంస్థ:** నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండీసీ), హైదరాబాద్.
**వర్క్ లొకేషన్:** నాగర్నార్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్, జగదల్‌పూర్, ఛత్తీస్‌గఢ్.
**పోస్టులు:** జూనియర్ మేనేజర్, డిప్యూటీ మేనేజర్
**ఖాళీలు:** 11 **అర్హత:** ఆయా సబ్జెక్టులు/ బ్రాంచుల్లో బీఈ/ బీటెక్, డిగ్రీ, పీజీ, డిప్లొమా. దివ్యాంగ అభ్యర్థులు మాత్రమే అర్హులు.
**వయసు:** 55 ఏళ్లకు మించకూడదు.
**ఎంపిక:** ఇంటర్వ్యూ ఆధారంగా.
**దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్.
**చివరితేది:** 14.05.2018
**వెబ్‌సైట్:** https://www.nmdc.co.in/

### ఐటీఐ లిమిటెడ్

**సంస్థ:** ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్ (ఐటీఐ) లిమిటెడ్, బెంగళూరు.
**వర్క్ లొకేషన్:** పాలక్కడ్ ప్లాంట్, కేరళ.
**పోస్టు:** కాంట్రాక్ట్ ఇంజినీర్
**ఖాళీలు:** 10
**అర్హత:** సంబంధిత బ్రాంచుల్లో బీఈ/ బీటెక్.
**వయసు:** 28 ఏళ్లకు మించకూడదు.
**ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా.
**దరఖాస్తు:** ఆఫ్‌లైన్.
**చివరితేది:** 07.04.2018
**వెబ్‌సైట్:** http://www.itiltd-india.com/

**పూర్తి వివరాలు, మరిన్ని నోటిఫికేషన్ల కోసం www.eenadupratibha.net చూడవచ్చు.**

---

## లైబ్రరీ

కాంపిటీటివ్ ఎగ్జామ్స్, అకడమిక్, ప్రవేశపరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల కోసం ఇటీవల మార్కెట్‌లోకి విడుదలైన పుస్తకాల వివరాలు.

### ఆర్ఆర్‌బీ, పోస్టల్

1) ఆర్ఆర్‌బీ గ్రూప్-డి 25 మోడల్ పేపర్లు, పేజీలు: 233, ధర: రూ. 108
2) ఆర్ఆర్‌బీ గ్రూప్-డి మ్యాథమేటిక్స్, పేజీలు: 462, ధర: రూ. 180




3) ఆర్ఆర్‌బీ గ్రూప్-డి జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్, పేజీలు: 230, ధర: రూ. 108
4) ఆర్ఆర్‌బీ గ్రూప్-డి జనరల్ సైన్స్, పేజీలు: 246, ధర: రూ. 108
5) ఆర్ఆర్‌బీ గ్రూప్-డి జనరల్ అవేర్‌నెస్-కరెంట్ అఫైర్స్, పేజీలు: 324, ధర: రూ. 144
6) పోస్ట్‌మాన్/మెయిల్ గార్డ్ అండ్ మల్టీ టాస్కింగ్ స్టాఫ్, టాప్ 31 మోడల్ పేపర్స్ (తెలుగులో), పేజీలు: 182, ధర: రూ. 81
7) పోస్ట్‌మాన్/మెయిల్ గార్డ్ అండ్ మల్టీ టాస్కింగ్ స్టాఫ్, టాప్ 21 పేపర్స్ (ఇంగ్లిష్‌లో), పేజీలు: 159, ధర: రూ. 81

ప్రచురణ: వీజీఎస్ బుక్ లింక్స్

---

# Fit as a fiddle... ఏ అర్థంలో?

MODERN ENGLISH USAGE

**‘అతడి ఆరోగ్యానికేం.. దుక్కలా ఉన్నాడు’ అని తెలుగులో అంటుంటాం. ఇంచుమించు ఇలాంటిదే ఇంగ్లిష్‌లో కూడా ఉంది. చాలా ఆరోగ్యంతో బలంగా ఉండటాన్ని సూచించే వ్యక్తీకరణ. అదేమిటో, దాన్ని ఎలా ఉపయోగించాలో చూద్దామా?**

**Narayana:** Sunil is a good speaker. I don’t know how he acquired the gift of the gab (సునీల్ మంచి వక్త. అంత వక్తృత్వం అతనికి ఎక్కడి నుంచి వచ్చిందో తెలీడం లేదు).

**Bhaskar:** No surprise in it. His grandfather was a great speaker. He must have inherited it from his grandfather (అందులో ఆశ్చర్యం లేదు. అతని తాతయ్య మంచి వక్త. ఆయన దగ్గరినుంచి అతను ఈ వక్తృత్వం వారసత్వంగా పొందివుండాలి).

**Narayana:** The last time I met him, he was on a knife edge. He could not talk to me steadily because he had had something else on his mind (క్రితంసారి నేనతన్ని కలుసుకున్నపుడు అతను ముళ్ల మీదున్నట్టు కనిపించాడు).



ఎం. సురేశన్

**Bhaskar:** His uncle is under a cloud. He grabbed all the property of Sunil, and Sunil and his parents were not aware of it. That must have been the cause of his father’s absent-mindedness (వాళ్ల బాబాయిని ఎవరూ నమ్మటం లేదు. సునీల్ ఆస్తిని కాజేశాడు. అయితే అది సునీల్‌కుగానీ అతని తల్లిదండ్రులకుగానీ తెలీదు. అది వాళ్ల నాన్న అన్యమనస్కుడై ఉన్నందువల్ల అయ్యుండొచ్చు).

**Narayana:** He and his dad are too innocent and trust everybody. That was how his uncle was able to cheat them (అతనూ, వాళ్ల నాన్నా మరీ అమాయకులు. అందరినీ నమ్మేస్తారు).

**Bhaskar:** Yea, I have had some experience of his uncle. He is always fit as a fiddle and I have never seen him fall ill. He is always under a cloud. None trusts him (అవును, వాళ్ల బాబాయిని గురించి నాకూ కాస్త అనుభవం ఉంది. ఎప్పుడూ చాలా ఆరోగ్యంగా ఉంటాడు, అతను జబ్బు పడటం నేను చూడలేదు. అతన్ని అందరూ సందేహిస్తారు. ఎవరూ అతన్ని నమ్మరు).

**Narayana:** Hope Sunil and his dad will wriggle out of the trouble and his uncle will be taught a lesson. (సునీల్, వాళ్ల నాన్న ఈ చిక్కుల్లో నుంచి బయట పడతారని వాళ్ల బాబాయికి బుద్ధి చెప్తారని ఆశిస్తున్నా).

**Bhaskar:** It is really shocking that his uncle has cheated his own close relatives (తన దగ్గరి చుట్టాలనే వాళ్ల బాబాయి మోసం చేయడం చాలా దిగ్భ్రాంతికరంగా ఉంది).

**Narayana:** Yea, the more you trust someone, the more they cheat you (అవును, నువ్వు ఇతరులను ఎంత నమ్మితే వాళ్లు నిన్నంత మోసం చేస్తారు).



**Now look at the following expressions from the conversation:**

**1. Gift of the gab = Ability to talk fluently** (ఉపన్యాస చాతుర్యం).

**Jayanth:** How good a speaker our friend Muralidhar! (మన మురళీధర్ ఎంత గొప్ప వక్త!)

**Sampath:** Oh, he is an excellent speaker. None else equals him in making fiery speeches. He has the gift of the gab (అవును అతను చాలా గొప్ప ఉపన్యాసకుడు. ఉద్వేగంతో ఉపన్యాసాలు ఇవ్వడంలో అతనికి ఎవరూ సమానం కాదు. అతనికి మంచి ఉపన్యాస పటిమ ఉంది).

**2. Fit as a fiddle = Very healthy and strong** చాలా ఆరోగ్యంతో బలంగా ఉండటం).

**Jayakumar:** Nataraj has always some health trouble or the other. His visits to the doctor are very frequent (నటరాజ్‌కు ఏదో ఒక ఆరోగ్య సమస్య వస్తుంటుంది. తరచుగా డాక్టర్‌ను కలుస్తుంటాడు).

**Peter:** His brother is the exact opposite. He is very robust and always fit as a fiddle (అతని తమ్ముడు అతనికి పూర్తిగా వ్యతిరేకం. అతను ఎప్పుడూ ఆరోగ్యంగా ఉంటాడు).

**3. Under a cloud = Not trusted by anybody** (ఎవరూ నమ్మకపోవడం).

**Sankar:** The officer is notorious for taking bribes. He is quite wealthy and owns a lot of properties (ఆ అధికారి లంచాల విషయంలో చాలా పేరు మోసినవాడు. అతను సంపన్నుడు, ఆస్తులు కూడా ఉన్నాయి).

**Prabhakar:** He has always been under a cloud. But recently the Anti-corruption Bureau trapped him. He has been suspended from service (ఎప్పుడూ అతను అనుమానించదగ్గ వ్యక్తే. కానీ ఈ మధ్యనే అవినీతి నిరోధకశాఖ అతన్ని పట్టుకుంది. అతన్ని తాత్కాలికంగా ఉద్యోగ విధుల నుంచి బహిష్కరించారు).